15లోగా ఉపాధి పనులు పూర్తికి ఆదేశం

బాపట్ల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో రూ.110 కోట్లతో గ్రామాల్లో చేపట్టిన ప్రగతి పనులు ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని నరేగా సంచాలకుడు షణ్ముఖ కుమార్ ఆదేశించారు. ఈటీసీలో శనివారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రూ.70 కోట్ల విలువైన పనులు చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.40 కోట్ల విలువైన పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ శివప్రసాద్, డ్వామా పీడీ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఈఈ రాజన్‌బాబు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రివర్యులు
కీ॥శే॥ డా॥ కొత్త రఘురామయ్య గారి
కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవ ఆహ్వానము

ది.08-03-2025 ఆదివారం ఉ॥ 10-30 ని॥లకు తెనాలిలో భారీ వినాయకుని విగ్రహం దగ్గర తెనాలిబండ్ 9వ నెంబరు విగ్రహముగా కీ॥శే॥ డాక్టర్ కొత్త రఘురామయ్య గారి నిలువెత్తు కాంస్య విగ్రహావిష్కరణకు విచ్చేయుచున్న అతిథులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు హృదయపూర్వక స్వాగతాంజలులు.

డా॥ కొత్త శివరామకృష్ణప్రసాద్
కంటి వైద్యులు, తెనాలి

కొత్త శివశంకరరావు

కొత్త కోటేశ్వరరావు
కుమారులు: కొత్త ప్రసాద్, కొత్త సాంబశివరావు (సాంబు)
సంగం జాగర్లమూడి

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పల్లె పండగ కింద గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రహదారుల నిర్మాణ పనులు మార్చి 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఈఈ రాజన్‌బాబు, డ్వామా పీడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా అగ్రస్థానంలో ఉండటమే లక్ష్యం: అన్ని విభాగాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు కష్టపడి పని చేస్తేనే ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు చేరుకుని జిల్లా మొదటి స్థానంలో ఉంటుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు వివరిస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళా వ్యాపారవేత్తల విజయగాథలు వివరించి ప్రశంసా పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు మెగా రుణాల చెక్కులు పంపిణీ చేస్తామని తెలిపారు. శ్రీనిధి రుణాల రికవరీ పెంచాలని డీఆర్డీఏ పీడీ సింగయ్యను ఆదేశించారు.

అధికారులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

సజావుగా ఇంటర్ పరీక్షలు: ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య కళాశాల, భాష్యం పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయ, ఇంటర్ వృత్తి విద్య ప్రథమ సంవత్సర పరీక్ష కేంద్రాలను ఆయన శనివారం తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లతో మాట్లాడి పరీక్ష కేంద్రాల్లో కల్పించిన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ వెంట డీఈవో శ్రీనివాసింగ్ ఉన్నారు.

216 కేసులు.. రూ.9.55 లక్షల జరిమానా

పర్చూరు: పర్చూరు విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్తుశాఖ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేశారు. 36 బృందాలుగా ఏర్పడి విద్యుత్తు మీటర్లను పరిశీలించి కేసులు నమోదు చేశారు. అనంతరం స్థానిక శ్రీ అద్దంకి నాంచారమ్మ దేవాలయంలో తనిఖీలకు సంబంధించిన వివరాలను విద్యుత్తుశాఖ ఈఈలు ఎం.భాస్కరరావు, కె.జాన్‌థామస్ వివరించారు. అధికలోడు, విద్యుత్తు మీటర్లలో చౌర్యం, లోపాలను గుర్తించి 216 కేసులు నమోదు చేసి రూ.9.55 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. తనిఖీల్లో డీఈఈలు జె.శ్రీనివాసులు, బి.హరిప్రసాద్, పెరుగు శ్రీనివాసరావు, ఏఈ జి.రాంబాబు, పలువురు విద్యుత్తుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల డాక్టర్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల డాక్టర్ వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల డాక్టర్స్** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (8 మార్చి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు కార్యాలయం, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

కలశాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న మహిళలు

అన్నదాత.. సాంకేతిక బాట

సాగులో ఖర్చు తగ్గించుకునే ఆలోచన

న్యూస్‌టుడే, వేమూరు, కొల్లూరు

అన్నదాతలు పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో సాంకేతికత వైపు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సులువుగా పని కావడంతో పాటు పెట్టుబడి తగ్గించుకోవడానికి ఆలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే వరి విత్తే వెదగొర్రుల నుంచి వరికోత నూర్చిడి ఒకేసారి పూర్తి చేసే యంత్రాలు అందుబాటులోకి రాగా, ప్రస్తుతం వివిధ పంటలతోపాటు మొక్కజొన్న, తెల్లజొన్న పైర్లపై డ్రోన్ల సాయంతో పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. దీంతో వాడే మందుల మోతాదు తగ్గించుకోవడంతోపాటు, కూలీల కొరతను అధిగమిస్తున్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాయితీపై డ్రోన్‌లు అందించాలని కోరుతున్నారు.

★ ఈ ఏడాది మొక్కజొన్న పైరుపై చీడపీడల ప్రభావం ఎక్కువైంది. పైరు పదడుగుల ఎత్తు పైబడి పెరగడంతో తైవాన్ స్ప్రేయర్‌తో మందుల పిచికారీ కష్టంగా మారింది. సాధారణ పద్ధతి కంటే డ్రోన్ల సాయంతో సస్యరక్షణ చర్యలు చేపట్టడం మేలని భావిస్తున్నారు. చాలామంది రైతులు వాటితో పైరుపై పురుగు మందులు పిచికారీ చేయిస్తున్నారు. ప్రస్తుతం కొల్లూరు, వేమూరు, చుండూరు, అమృతలూరు ప్రాంతాల్లో అన్నదాతలు విరివిగా డ్రోన్లను వినియోగిస్తున్నారు.

పురుగు మందు పిచికారీ చేస్తున్న డ్రోన్

మందుల మోతాదు తక్కువ

వాస్తవానికి వ్యవసాయాధికారుల సూచనల ప్రకారం ఎకరా మొక్కజొన్న పైరుపై తైవాన్ స్ప్రేయర్‌తో మందులు చల్లించాలంటే 120 నుంచి 140 లీటర్ల నీటిలో మందులు కలిపి చల్లించాలి. ఇందుకు మందు చల్లే వ్యక్తితోపాటు, ట్యాంకులో నీరు పోయడానికి ఓ కూలి అవసరం. అందుకు రూ.వేయి వరకు ఖర్చు. అదే డ్రోన్లతోనైతే 20 లీటర్ల నీటిలో మందులను కలిపి ఎకరానికి చల్లుకోవచ్చంటున్నారు. డ్రోన్‌తో ఎకరం మందు పిచికారీ చేసినందుకు రూ.350 సరిపోతుంది. అంతేకాదు పురుగు మందు మోతాదు కూడా తగ్గించుకోవచ్చని అన్నదాతలు చెబుతున్నారు.

రాయితీపై డ్రోన్‌లు అందించాలి

ప్రస్తుతం ఉన్న డ్రోన్‌లు మందుల పిచికారీకి సరిపడా అందుబాటులో లేవు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రైతులతో పాటు, కౌలు రైతులకు రాయితీపై డ్రోన్‌లు అందజేయాలి. **-వెంకటరావు, కౌలు రైతు**

వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవాలు

బాపట్ల, న్యూస్‌టుడే: నరసాయపాలెం సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించి 200 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మహా కుంభాభిషేక ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలో శనివారం మూలవిరాట్‌కు జలాభిషేకం చేశారు. భక్తులు కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆదివారం నిర్వహిస్తున్న మహాకుంభాభిషేక ఉత్సవానికి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్ విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఉత్సవమూర్తులు

బ్యాంక్ ఆఫ్ బరోడా - అరండల్‌పేట బ్రాంచ్
31-4-391, 4/3, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్ : 0863-2232513 Mail: VJGUNT@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రికార్డ్స్ లేకుండా"** ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తులు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & ఆగ్రో వెంచర్స్, తరపున పార్టనర్స్ : శ్రీ కంచర్ల ఆనందబాబు మరియు శ్రీమతి కంచర్ల విజయ కుమారి, నివాసము : 25-17-125 పాతది, 84-23-1955, కొత్తది 12/3, శ్రీనివాసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522004, **హామీదారులు : 1) శ్రీ కంచర్ల ఆనందబాబు (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & ఆగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్),** నివాసము : 25-16-85, ఫ్లాట్ నెం.204-బి, 2వ అంతస్తు, రిషీ వ్యాలీ అపార్ట్‌మెంట్, శ్రీనివాసరావుపేట, మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్- 522004, **మరొక చిరునామా : శ్రీ కంచర్ల ఆనందబాబు (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & ఆగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్),** నివాసము : భవ్యా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, కృష్ణా నగర్, 2వ లైను, రఘురాం చిల్డ్రన్ హాస్పిటల్ యొక్క ప్రక్క లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్, **2) శ్రీమతి కంచర్ల విజయ కుమారి (మెస్సర్స్ ఎ బి కె గ్రీన్ & ఆగ్రో వెంచర్స్ యొక్క పార్టనర్), భర్త : యు. బాలు,** నివాసము : డి.నెం.408, బి-బ్లాక్, టెంపుల్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డిపాలెం రోడ్, నల్లపాడు, గుంటూరు-522005, ఆంధ్రప్రదేశ్.	**ఆస్తి నెం.1 :** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామపంచాయతీ ఏరియా, అడవి గ్రామము లోని డి.నెం.269/2 నందు ఎ.0.03 సెంట్ల విస్తీర్ణము అందులో డి.నెం.282 నందు మొత్తం ఎ.5.88 సెంట్ల విస్తీర్ణములో ఎ.2.62 సెంట్ల విస్తీర్ణము రెండు డి.నెంబర్లు కలుపుకొని ఒకే ఖండముగాగల భూమి ఎ.2.65 సెంట్ల విస్తీర్ణము బాపట్ల తహసిల్దార్ రీ సర్వే చేసిన తరువాత ది.22-06-2016 నాటి ఐడీన్ నెంబరు.649/2015-ఎ ప్రకారం డి.నెం.282 లోని ఎ.2.49 సెంట్ల విస్తీర్ణము, ది.23-12-2015 నాటి డి.టి.యల్.పి.నెం.6481/2/2015-16/జి ప్రకారం ప్లాట్ నెంబర్లు 51,52,53,54,55 లోని 1200 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 216 అ॥; **పడమర :** ప్లాట్ నెం.56 & 60 -216 అ॥; **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 50 అ॥; **దక్షిణం :** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు - 50 అ॥. **ఆస్తి నెం.2 :** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామ పంచాయతి ఏరియా, అడవి గ్రామ డి.నెం.269/2 నందలి ఎ.0.03 సెంట్లు, డి.నెం.282 నందలి మొత్తం ఎ.5.88 సెంట్లులోని ఎ.2.62 సెంట్లు, బాపట్ల తహసిల్దార్ నిర్వహించిన ది.22-06-2016 నాటి రీ-సర్వే నందలి డి.నెం.649/2015-ఎ ప్రకారం రెండు డి.నెం.లు ఎక ఖండంగా గల ఎ.2.65 సెంట్లు, డి.నెం.282 నందలి ప్లాట్ నెం.61 లోని 244.44 చ॥గ॥లు, ప్లాట్ నెం.62 లోని 60 చ॥గ॥లు రెండు ప్లాట్లు కలిపి 304.44 చ॥గ॥ల విస్తీర్ణం మరియు అందులోని దాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.63 -54అ॥లు, అక్కల రామిరెడ్డికి చెందిన ప్లాట్-64-44అ॥లు, 98అ॥లు, **దక్షిణం:** పెనుమచ్చ నాగరాజుకు చెందిన స్థలం-50అ॥లు, **పడమర:** పెనుమచ్చ నాగరాజుకు చెందిన స్థలం మరియు డొంక -44అ॥లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.62లోని కొంత భాగం స్థలం-40అ॥లు, **మరలా పడమర:** ప్లాట్ నెం.62లోని కొంత భాగం స్థలం-54అ॥లు, **మరలా ఉత్తరం:** 40అ॥ల వెడల్పు గల రోడ్డు-10అ॥లు. **ఈ హద్దుల మధ్య 304.44 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ నివాస గృహముతో సహా కలదు.**	ది.22-06-2024 నాటికి రూ. 1,81,38,650/- (అక్షరాల ఒక్క కోటి ఎనభైఒక్క లక్షల ముప్పైఎనిమిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే) ప్లస్ ది. 23-06-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు కలుపుకొని మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	24-03-2026 మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	**ఆస్తి నెం.1 :** 1. రూ.97,20,000/- 2. రూ.9,72,000/- 3. రూ.20,000/- **ఆస్తి నెం.2 :** 1. రూ.45,00,000/- 2. రూ.4,50,000/- 3. రూ.20,000/-	(భౌతిక) ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.	ది.16-03-2026 నుండి ది.23-03-2026 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్ తో మాత్రమే)

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.in/e-auction మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ : 0863-2232513, మొబైల్ నెం.: 8977513924 నందు సంప్రదించగలరు.
ప్రదేశం : గుంటూరు, తేది : 06-03-2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

ఉదయం మంచు ప్రభావం.. మధ్యాహ్నం సూర్యుడి ప్రతాపం

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ప్రజలు విచిత్ర వాతావరణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మార్చి వచ్చినా పొగమంచు వీడటం లేదు. వేకువ నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు దట్టంగా కమ్మి చలిగా ఉంటోంది. ఉదయం పది గంటల నుంచి భానుడి భగభగలు ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటలకు వేడి అధికంగా ఉంటోంది. అటు మంచు, ఇటు వేడితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పొగమంచు రహదారులను కమ్మేయటంతో ఉదయాన్నే వాహనాల్లో వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడం లేదు.

నల్లమడవాగు వంతెనపై జిల్లెళ్లమూడి వద్ద పొగమంచు

ప్రగతికి జనగణన వివరాలు కీలకం

బాపట్ల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు జనగణన వివరాలు కీలకమని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జనగణనపై బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, కలెక్టరేట్లో అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. జనగణన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. యాప్‌ల ద్వారా జనగణన నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నిబద్ధతతో శిక్షణ పొంది క్షేత్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరచాలని సూచించారు. ప్రణాళికశాఖ సంయుక్త సంచాలకులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రక్రియలో ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారుల బాధ్యత కీలకమన్నారు. గణన రెండు దశల్లో జరుగుతుందన్నారు. మే ఒకటి నుంచి గృహాల గుర్తింపు, లెక్కింపు జరుగుతాయని వివరించారు. తదుపరి వ్యక్తుల గణన నిర్వహించాల్సి ఉంటుందన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సీపీవో షాలెం రాజు, ఉప కలెక్టర్ లవన్న, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వ్యవసాయం రంగంలో మహిళలది ప్రధాన భూమిక

బాపట్ల: మహిళలు తమ హక్కులను పోరాడి సాధించాలని ఏజీ కళాశాల ఏడీ ప్రసూనరాణి అన్నారు. ఏజీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ రంగంలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అతివల ప్రతిభా పాటవాలు అంతర్జాతీయంగా వినతికెక్కాయన్నారు. ఆత్మన్యూనత విడనాడి ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలన్నారు. ఏజీ విద్యార్థులు అగ్రీ బిజినెస్‌లోకి అడుగు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఐఐటీపీఎం శాస్త్రవేత్త రబీ రసూల్ అన్నారు. ఏజీ కళాశాల విద్యార్థులకు శనివారం నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రీ బిజినెస్ పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తుందన్నారు.

బండ్లమ్మ సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

చందోలు (పిట్టలవానిపాలెం): శ్రీబండ్లమ్మ ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా పాలించడానికి అమ్మవారి అనుగ్రహం కలగాలన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం సత్వరం పూర్తి కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న అమ్మవారి దివ్య హోమం కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కాలువ శ్రీనివాసులు దంపతులకు ఆలయ ఈవో నరసింహమూర్తి, ఆలయ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

హోమం వద్ద కాలువ శ్రీనివాసులు దంపతులు

నూరుశాతం పన్ను వసూలే లక్ష్యం

మార్టూరు: రాష్ట్రవ్యాప్తంగా నూరు శాతం ఇంటి పన్నుల వసూళ్లే లక్ష్యంగా పెట్టుకున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అన్నారు. శనివారం మార్టూరు పంచాయతీ పరిధిలోని పలు గ్రానైట్ పరిశ్రమల వద్ద సిబ్బందితో కలసి పన్ను వసూలులో పాల్గొన్నారు. అమరావతి స్పిన్నింగ్ నూలుమిల్లు యాజమాన్యం రూ.5 లక్షల చెక్కును కమిషనర్ కృష్ణతేజకు అందించింది. అనంతరం పంచాయతీ కార్యాలయంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో కె.ఎల్.ప్రభాకర్ గ్రానైట్ పరిశ్రమల యజమానులతో ఇంటి పన్నుల వసూళ్లపై సమీక్షించారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

బాపట్ల, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేస్తే అధిక దిగుబడులు సాధిస్తారని ఏజీ కళాశాల ఆచార్యులు వినయ్‌కుమార్ అన్నారు. పారిశ్రామిక శిక్షణలో భాగంగా అమీనాబాద్‌లోని తులసీ విత్తనాల తయారీ పరిశ్రమను కళాశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొత్త వంగడాల అభివృద్ధిలో జీవ సాంకేతికత ప్రాధాన్యం, బీటీ పత్తి విత్తనాల వల్ల రైతులకు కలుగుతున్న మేలు వివరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
సత్తెనపల్లి బ్రాంచ్, డి.నెం.9-8-27, గ్రౌండ్ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర, వడ్డవల్లి, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522403.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్స్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే", "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "రికార్డ్స్ లేకుండా వద్ధతి" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణ(గహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తులు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఇ-వేలం తేది & సమయం: 24-03-2026 మ॥ 02:00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం తేది : 16-03-2026 నుండి 23-03-2026 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)

ఋణగ్రహీతలు : 1) M/s ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు, డి.నెం. 4-139, శ్రీవిన్ కోల్డ్ స్టోరేజ్ ప్రక్కన, సర్వే నెం.54-బి, 55-1, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. **2)** M/s. ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, CIN U15122AP2016PTC103983, ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ AP-04-0004740 ఫ్లాట్ నెం.టీకే-